ఓటు ద్వారా రాజ్యాంగ రక్షణ

- నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పెబ్బేరు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రవీణ్‌కుమార్

పెబ్బేరు, మే 13: ఓటు వేయడం ద్వారా రాజ్యాంగాన్ని రక్షించినవారవుతారని..అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో చాలా మంది యువ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎన్నికల సందర్భంగా సోమవారం ఆయన పెబ్బేరు, గుమ్మడం గ్రామాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తాను అధికారిగా కొనసాగిన గురుకులాల్లో చదివిన విద్యార్థులు చాలా మంది మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. ప్రజలు స్వచ్ఛందగా పోలింగ్ కేంద్రాలకు తరలి వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు ఆసక్తిగా ఓటేస్తున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని ఆర్ఎస్‌పీ అభిప్రాయపడ్డారు. ఆయన వెంట పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మండల బీఆర్ఎస్ నాయకుడు పెద్దింటి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే ప్రజల సానుభూతి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మే 13 : ప్రజల సానుభూతి బీఆర్ఎస్‌కే ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం వనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలోని 119వ పోలింగ్ బూత్‌లో మాజీ మంత్రి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మా అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఏడు నియోజవర్గాల్లో మా పార్టీ ఇన్‌చార్జీలు, బాధ్యులు చాలా పకడ్బందీగా కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకుపోయారన్నారు. ప్రచార సమయంలో ప్రజల నుంచి విపరీతమైన సానుభూతి, ఆమోదం లభించిందని చెప్పారు. ఒక గొప్ప సంస్కర్త, విద్యావేత్త, ఓ మేధావి అన్నింటికి మించి పేదలు, బడుగుల పట్ల ఒక విజన్ కలిగిన నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్లమెంట్‌లో అడుగుపెట్టడం ఖాయమని మేమంతా భావిస్తున్నామన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ అశోక్, నాయకులు తిరుమల్, యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యాత్మక కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

వనపర్తి టౌన్, మే 13: జిల్లావ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రక్షితామూర్తి సోమవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, కొత్తకోట, మదనాపురం, పెద్దమందడిలోని మోజర్ల, ఖిల్లాఘణపురం, సోలీపూర్‌లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని మర్రికుంట వద్ద ఉన్న 165 పోలింగ్ బూత్‌లో ఎస్పీ రక్షితామూర్తి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈవీఎంల తరలింపు

వనపర్తి టౌన్, మే 13: వనపర్తి జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని ఎస్పీ రక్షితా మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రతా బలగాలతో పటిష్ఠమైన బందోబస్తులో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, ఐటీబీటీ, కేరళ, కర్ణాటక, టీఎస్ఎస్‌పీ, శిక్షణ కానిస్టేబుల్స్, ఇతర శాఖల సమన్వయంతో విధులు నిర్వర్తించారని అన్నారు. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను పటిష్ఠ భద్రత నడుమ జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు: రూ.50వేలు స్వాధీనం

చిన్నంబావి, మే 13: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి ఓటర్లకు డబ్బులు పంచుతూ పట్టుబడిన బీఆర్ఎస్ కార్యకర్త పెరమళ్ల ప్రకాశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మండలంలోని వెల్టూరులో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా కార్యకర్త ప్రకాశ్‌కు డబ్బులు పంచుతున్నట్లు సమాచారం ఇవ్వడంతో వెంటనే అదుపులోకి తీసుకొని రూ.50వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 2 గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడి బాబాయి నాలుగేండ్ల కిందట పెరమళ్ల ప్రకాశ్‌కి రూ.5వేలు అప్పుగా ఇచ్చాడు. ఇట్టి డబ్బులను పోలింగ్ కేంద్రం వద్ద ఇవ్వమని కాంగ్రెస్ నాయకుడు అవమానించే విధంగా మాట్లాడారు. అవమానానికి గురైన డబ్బులు ఇచ్చే క్రమంలో కాంగ్రెస్ నాయకుడు పోలీసులకు డబ్బులు పండుతున్నాడని సమాచారమిచ్చాడని ఆరోపించాడు. కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని ప్రకాశ్ పోలీసులను కోరారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో బారులుదీరిన మహిళలు

వనపర్తిలో ఓటరు లిస్ట్‌లో పేర్లు చూసుకుంటున్న ఓటర్లు

వనపర్తిలో ఓటు వేసి సిరా చూపిస్తున్న మహిళలు

ఓటు హక్కును వినియోగించుకున్న మద్రాస్ హైకోర్టు జడ్జి నాగార్జున, నమస్తే తెలంగాణ వీపీ చిరంజీవులు

వనపర్తిలో 66.56శాతం

- ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్

వనపర్తి, మే 13(నమస్తే తెలంగాణ): వనపర్తి నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో 2,73,863 మంది ఓటర్లుంటే, 1, 82, 283 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎస్పీ రక్షితా మూర్తి మర్రికుంటలోని పాఠశాలలో ఓటును వేశారు. అలాగే ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండలం మంగంపల్లిలో,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గోపాల్‌పేట మండలం తిరుమలాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మర్రికుంటలోని ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

మర్రికుంటలోని ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ

తెల్లవారుజామున ఉరుములు.. మెరుపులు రావడం, చిన్నపాటి చిరుజల్లులతో వాతావరణమంతా చల్లబడంతో ఓటర్లు పోటాపోటీగా వచ్చి ఓట్లు వేశారు. ఎండల ప్రభావం ఉంటుందని పోలింగ్‌ను మరో గంట అదనంగా ఎన్నికల కమిషన్ పెంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించింది. పార్లమెంట్ ఎన్నికలకు పట్టణ వలస ఓటర్లు దూరంగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి వలస ఓటర్లను భారీగా రప్పించిన ఆయా పార్టీలు, పార్ల మెంట్ ఎన్నికలకు వలస ఓట్లను లెక్కలోకి తీసుకోక పోవ డంతో అసెంబ్లీకంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం కొంతమేర తగ్గినట్లయింది. కాగా, పార్లమెంట్ ఎన్నికలను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితామూర్తి పర్య వేక్షణ చేసి ప్రశాంత వాతావరణంలో ముగించారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, మే 13: మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో మొత్తం 48పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పెబ్బేరు మున్సిపాలిటీలోనే 14 కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చాలాచోట్ల మధ్యాహ్నం వరకు పోలింగ్ కేంద్రాలు బోసిపోయి కనిపించాయి. పోలింగ్ సరళిని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు.

కొత్తకోటలో 71.55 శాతం పోలింగ్

కొత్తకోట, మే13: మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి సోమవారం ఎన్నికలు నిర్వహించగా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 71.55శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల సరళిని ఎస్పీ రక్షితామూర్తి పరిశీలించారు. కానాయపల్లిలో 259 పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ సరళిని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పట్టణంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు

ఉమ్మడి మండలంలో ప్రశాంతం

గోపాల్‌పేట, మే 13: గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో ఎంపీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు ఓటు హక్కును వినిగించుకునేందు కు ఉదయం నుంచే కేంద్రాల వద్ద బారులుదీరారు. రేవల్లి మండల కేంద్రంలో పోలింగ్ సరళిని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. గోపాల్‌పేట మండలంలోని జయన్నతిర్మాలాపురంలో ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చి న్నారెడ్డి, ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ ఆధిత్యరెడ్డి ఓటుహక్కును వినియో గించుకున్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, మే 13: మండలంలోని అన్ని గ్రా మాల్లో ఎంపీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పరిశీలించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

చిన్నంబావి మండలంలో..

చిన్నంబావి, మే 13: మండలకేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ఎంపీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు మండలంలోని పెద్దదగడలో తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, మే13: మండలంలోని వివిధ గ్రామాల్లో ఓటింగ్ నమోదు ప్రశాంతంగా జరిగింది. మండలంలోని మాందాపూర్, మాధవరా వుపల్లిలో వృద్ధులు, వికలాంగులు వీల్‌చైర్లపై కూర్చోబెట్టి ఓట్లు నమోదు చేయించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా సిబ్బంది గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, మే 13: మండలంలోని మూలమల్ల 186 పోలింగ్‌బూత్‌లో ఉదయం ఈవీఎం కొంతసేపు మొరా యించింది. జూరాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. ఇరువర్గాలు ఠాణాకు వెళ్లినప్పటికీ ఎలాంటి కేసు నమోదు కాలేదని ఎస్సై తెలిపారు. ఆత్మ కూరు పోలింగ్ కేంద్రం 207లో ఈవీఎంలు అటుఇటుగా పెట్టారంటూ బీఆర్ఎస్ నాయకులు అధికారులతో కొంతసేపు వివాదం పెట్టుకున్నారు. నిబంధనల మేరకే ఈవీఎంలు ఏర్పాటు చేసినట్లు అధికారులు నిర్ధారించడంతో వివాదం సద్దుమణిగింది. అరగంటపాటు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. సాయంత్రం 5 గంటల వరకు 68.15 శాతం పోలింగ్ నమోదైంది.

మదనాపురంలో 75.25శాతం

మదనాపురం, మే 13: మండలంలోని ఆయా గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 21,056మంది ఓటర్లు ఉండగా 15,845 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. 76.42 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఎస్పీ రక్షితామూర్తి మదనాపురంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో తాసీల్దార్ అబ్రహం లింకన్ మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించున్న ప్రముఖులు

వనపర్తి, మే 13: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పలు పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ప్రముఖ హైకోర్టు జడ్జితోపాటు పలువురు ప్రముఖులు, జిల్లా ప్రజా ప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగువాడ జెడ్పీహెచ్ఎస్‌లో మద్రాస్ హైకోర్టు జడ్జి నాగార్జున, నమస్తే తెలంగాణ దినపత్రిక వైస్ ప్రెసిడెంట్ చిరంజీవులు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి స్థానిక మర్రికుంటలోని ఎంపీపీఎస్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మహేశ్ రాంనగర్ కాలనీలో, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ బండారు నగర్‌లో, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి మండలంలోని అంకూర్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వీపనగండ్లలో 65శాతం పోలింగ్

వీపనగండ్ల, మే 13: మండలంలో మొత్తం 14 పంచాయతీలకుగాను 29 పోలింగ్ కేంద్రాల్లో 23,938 మంది ఓటర్లకుగానూ 15,664 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడంతో 65శాతం పోలింగ్ నమోదైనట్లు తాసీల్దార్ వరలక్ష్మి తెలిపారు.

పోలింగ్ సరళి పరిశీలన

ఖిల్లాఘణపురం, మే 13: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. యువకులు, వృద్ధులు, మహిళలు, పురుషులు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు బారులుదీరారు. దివ్యాంగులను కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీల్ చైర్‌లో సిబ్బంది తీసుకెళ్లి ఓటు వేయించారు. భారీ బందోబస్త్ మధ్య ఎన్నికల ప్రక్రియ ముగిసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మండలంలోని సోలీపూర్‌లో పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రక్షితామూర్తి సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. మానాజీపేటలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలకు చేరుకొ ని ఎన్నికల ప్రక్రియను పరిశీలించి ఎన్నికల సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎమ్మె ల్యే మేఘారెడ్డి పరిశీలించారు.

మొరాయించిన ఈవీఎం

అమరచింత, మే 13: అమరచింత జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 228 పోలింగ్ కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు ఈవీఎం మొరాయించింది. దీంతో ఓటు హక్కు విని యోగించుకునేందుకు వచ్చిన ఓటర్లు పెద్ద ఎత్తున బారులు దీరారు. ఈవీఎంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో మరొక ఈవీఎంను ఏర్పాటు చేయడంతో ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. మండలంలో 76శాతం పోలింగ్ నమోదైందని తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషా తెలిపారు.

పెద్దమందడిలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు

బీఆర్ఎస్ నేతలతో ఓటింగ్ వివరాలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

జయన్నతిరుమలాపురంలో ఓటు వినియోగించుకున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్న రంగినేని అభిలాష్‌రావు

జిల్లా కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి భార్య, కూతురు

అయిజ రూరల్ : ఈడిగోనిపల్లిలో బారులుదీరిన ఓటర్లు

గద్వాలలో ఈవీఎంలను తరలిస్తున్న ఎన్నికల సిబ్బంది

గద్వాల, మే 13: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో పోలింగ్ సోమవారం సాయంత్రం 6గంటల వరకు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి సంతోష్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగినట్లు చెప్పారు. తొమ్మిది గంటల వరకు గద్వాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 9.23, అలంపూర్ పరిధిలో 9.42శాతం నమోదైనట్లు చెప్పారు. 11 గంటల వరకు గద్వాల నియోజకవర్గంలో 29.53, అలంపూర్ నియోజకవర్గంలో 30.46, ఒంటిగంట వరకు గద్వాల నియోజకవర్గంలో 50.45, అలంపూర్ నియోజకవర్గంలో 51.11, మధ్యాహ్నం 3గంటల వరకు గద్వాలలో 64.39శాతం, అలంపూర్ నియోజకవర్గంలో 63.04 శాతం సాయంత్రం ఐదు గంటల వరకు గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 72.71, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 71శాతం పోలింగ్ నమోదైన ట్లు చెప్పారు. సాయంత్రం 6గంటల వరకు గద్వాల అసెంబ్లీలో 74.93, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 73.11 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు.

నిర్ణీత సమయానికే పోలింగ్ ప్రారంభం

గద్వాల, మే 13: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. కలెక్టర్ సంతోష్ జిల్లాకేంద్రంలోని వేణుకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రం 215కు చేరుకొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. కలెక్టర్ పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఉదయం వర్షం కురిసినప్పటికీ ప్రస్తుతం వాతావరణం అనూకూలంగా ఉన్నందున ప్రజలు, యువకులు ఎక్కువ శాతంలో ఓటింగ్‌లో పాల్గొన్నారన్నారు. నాలుగు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించినప్పటికీ వెంటనే మార్పు చేసి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించామన్నారు. జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన యూత్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని సిబ్బందికి గద్వాల ప్రాముఖ్యతను తెలియపరిచే విధంగా ప్రత్యేక ఆకర్షణగా గద్వాల పట్టు చీరలను అందజేశారు. పట్టు చీరల తో మహిళా సిబ్బంది విధులు నిర్వ హించారు. ఉదయం 5:30గంటలకే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరేట్‌కు చేరుకొని మాక్ పోలింగ్, పోలింగ్ సరళి వెబ్ కాస్టింగ్ ద్వారా సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ క మ్యూనికేషన్ కంట్రోల్ రూమ్‌లో ఎన్ని కల పోలింగ్ సరళిని పరిశీలించారు.

నడిగడ్డలో సజావుగా..

- గద్వాల నియోజకవర్గంలో 74.93 శాతం
- అలంపూర్‌లో 73.11 శాతం

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్

కొండేరులో ఓటుహక్కును వినియోగించుకున్న మాజీఎంపీ మందజగన్నాథం, మంద శ్రీనాథ్

ధరూరులో పోలీస్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ రితిరాజ్

పోలింగ్ బూత్‌ల పరిశీలన

ధరూరు, మే 13: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లను ఎస్పీ రితిరాజు సందర్శించారు. మండల కేం ద్రం, మండలంలోని గుడ్డెందొడ్డి, నెట్టింపాడులో పోలింగ్ బూత్‌లను సందర్శించి, ఓటింగ్ సరళిని పరిశీలించారు.

వీవీ ప్యాట్ మొరాయింపు

అయిజ, మే 13 : పార్లమెంట్ ఓటింగ్‌కు ఓటర్లు పోటెత్తారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోని 69వ పోలింగ్ కేంద్రంలో వీవీ ప్యాట్ మొరాయించింది. టెక్నికల్ సిబ్బంది గంట పాటు శ్రమించి 8 గంటలకు కొత్త వీవీ ప్యాట్‌ను ఏర్పాటు చేసి తిరిగి పోలింగ్‌ను ప్రారంభించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ , కాంగ్రెస్ అభ్యర్థి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రితిరాజ్ సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి మే 13 : మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ఉదయం తేలికపాటి వర్షం కురిసినప్పటికీ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ సత్యనారాయణ, సీఐ రవిబాబు వేర్వేరుగా తనిఖీ చేశారు.

అయిజ మండలంలో..

అయిజ రూరల్ , మే13 : మండలంలో అన్ని గ్రామాల్లో ఉదయం వర్షం కారణంగా కొన్ని గ్రామాల్లో కొంత ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

గద్వాల అర్బన్, మే 13: జిల్లా కేంద్రంలోని ఆయా పోలింగ్ కేంద్రాలను ఎస్పీ రితిరాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు సూచనలు చేశారు. అలాగే ఏఎస్పీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ వేర్వేరుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

ఎర్రవల్లి చౌరస్తా మండలంలో..

ఎర్రవల్లి చౌరస్తా, మే 13 : మండలంలోని కొండేరు గ్రామంలో మందజగన్నాథం, మంద శ్రీనాథ్, వల్లూరు గ్రామంలో మాజీఎమ్మెల్యే అబ్రహం,తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎర్రవల్లి మండలంలో 71శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు

గట్టు మండలంలో..

గట్టు, మే 13: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డిలోని 113 పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మొరాయించడంతో అధికారులు మరో ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రారంభించారు. ఆలూరులో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, చాగదోణలో ఎంపీపీ విజయ్‌కుమార్, బల్గెరలో జెడ్పీటీసీ బాసు శ్యామల, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు బాసు హనుమంతు ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. గట్టు, ఆలూరు కేంద్రాలను అదనపు ఎస్పీ గుణశేఖర్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సత్తయ్య సందర్శించి బందోబస్తును పర్యవేక్షించారు.

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, మే 13 : మండలంలో పైపాడు గ్రామం మినహా అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చాలా చోట్ల మహిళలే ఎక్కువగా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈవీఎంలో కారుగుర్తును ఇంకుతో చెరిపివేశారని ఆందోళన జరగడంతో పైపాడులో మాత్రం అరగంటసేపు పోలింగ్ నిలిచి